బాసరలో ఆంధ్రప్రదేశ్ అడిషనల్ డీజీ పూజలు

అమ్మవారి సన్నిధిలో ఆంధ్రప్రదేశ్ డీజీ

బాసర, జూలై 27 : బాసర సరస్వతీ అమ్మ వారిని శనివారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అడిషనల్ డీజీ ఆర్కే మీనా దర్శిం చుకున్నారు. ఆలయా నికి చేరుకున్న వారిని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల, ఆలయాధికారులు ఘనంగా స్వాగ తించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వీరి వెంట భైంసా ఏఎస్పీ అవినాష్‌కుమార్, బాసర ఎస్ఐ గణేశ్, తదితరులున్నారు.

పశు వైద్యుడు అందుబాటులో ఉండేలా చూడాలి

పెంబి, జూలై 27: పెంబి మండల కేంద్రంలోని ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో వైద్యుడు సమయపాలన పాటించడంలేదని రైతులు ఆరో పిస్తున్నారు. శనివారం ఉదయం నమస్తే తెలంగాణ పశువైద్య కేంద్ర మును సందర్శించగా అఫిస్ సబార్టినేటర్ తప్ప వైద్యుడులేడు. పశు వైద్య కేంద్రంలో మందులు లేక ప్రైవేట్ మెడికల్ షాపులో తీసుకో వాల్సి వస్తుందని రైతులు ఆరోపించారు. పశువైద్యాధికారిని వివరణ కోరగా కర్ణంలోద్దిలో పశువుకు వైద్యం అందించినట్లు తెలిపారు.

పశువైద్య శాలకు నూతన భవనం నిర్మించాలి

పశువైద్య శాలకు నూతన భవనం నిర్మించాలని బీఆర్ఎస్ నాయకులు, బీజేపీ నాయకులు కోరారు. శనివారం పశు వైద్య శాలను సందర్శిం చారు. ప్రభుత్వం స్పందించి నూతన భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు ఐదు వెంకటేశ్, నాయకులు, గాండ్ల శంకర్, చింతకింది రాజేందర్, కృష్ణరెడ్డి, మహేందర్, రియాజ్, రాము, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్‌లో ఎంపీవో పర్యటన

సారంగాపూర్, జూలై 27 : మండల కేంద్రమైన సారంగాపూర్ గ్రామ పంచాయతీని శనివారం నూతన ఎంపీవో అజీజ్‌ఖాన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో పారిశుధ్య పనులపై పలు సూచనలు చేశఉ. మొదటిసారిగా వచ్చిన ఎంపీవోను పంచాయతీ కార్యదర్శి గోపి, మల్టీపర్పస్ కార్మికులు సన్మానించారు.

స్వగ్రామానికి చేరిన గల్ఫ్ కార్మికుడి మృతదేహం

సారంగాపూర్, జూలై 27: మండలంలోని వంజర్ గ్రామానికి చెందిన భోగు లక్ష్మణ్ (39) గల్ఫ్ బాధితుడి మృతదేహం శనివారం స్వగ్రా మానికి చేరింది. లక్ష్మణ్ రెండేళ్ల క్రితం ఉపాధి కోసం దుబాయ్‌కి వెళ్లి ఓ కంపెనీలో కార్మికుడిగా చేరాడు. ఈ నెల 19న కంపెనీలో పని చేస్తుండగా అనారోగ్యం పాలై అక్కడికక్కడే మృతి చెందడంతో అదే రోజు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. గల్ఫ్ కార్మికుల సహాయంతో మూడు రోజులకు లక్ష్మణ్ మృతదేహం ఇంటికి చేరింది. దీంతో కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటాయి. లక్ష్మణ్‌కు భార్య వనిత, నాలుగేళ్ల కుమారుడు లక్కీ ఉన్నారు

స్కాలర్‌షిప్‌లను అందించాలి

నిర్మల్‌అర్బన్, జూలై 27 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులైన విద్యార్థులకు స్కాలర్ షిప్‌లను, ఫీజు రీయింబర్స్ మెంట్‌ను విడుదల చేయక విద్యార్థులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తుందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజినీకాంత్ అన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా తక్షణమే స్పందించి వెంటనే స్కాలర్ షిప్‌లను విడుదల చేయాలన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి

ముథోల్, జూలై, 27 : బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తమవంతుగా కృషి చేయాలని బాలల సంరక్షణ అధికారులు మమత, పద్మావతి పేర్కొన్నారు. శనివారం ముథోల్‌లో బాల కార్మి కుల నివారణ చట్టాలపై దుకాణాదారులు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. దుకాణాలు, హోటళ్లలో బాలలతో పనులు చేయిచిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంల్ హెడ్ కానిస్టేబుల్ సలార్, కానిస్టేబుల్ హరీశ్, అనుప్రియ ఉన్నారు.

విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

నర్సాపూర్ (జీ), జూలై 27 : నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రూరల్ సీఐ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్‌ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. 100 డయల్ సేవలు, సీసీ కెమెరాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమా దాలు, మత్తు పదార్థాలు, చోరీలు, తదితర భద్రత అంశాలపై ప్రజ లకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్ఐ హన్మాండ్లు, సిబ్బంది గోవింద్, రవీందర్, జలాలుద్దీన్ అన్వర్, మహేందర్, సందీప్, కృష్ణ సంతోషి, సురేశ్, పాల్గొన్నారు.

రోడ్లపై నీరు నిలిచిపోకుండా చూడాలి

నిర్మల్ అర్బన్, జూలై 27 : నిర్మల్ పట్టణంలో మూడు రోజులుగా ఎడ తెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో పట్టణంలోని రోడ్లపై నీరు నిలిచిపోకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని చైర్మన్ ఈశ్వర్ అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని గాయత్రీ పురం కాలనీలో ఆయన పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అన్వర్ పాషా, నాయకులు తారక రఘువీర్, అడ్ప పోశెట్టి తదితరులున్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

భైంసాటౌన్, జులై 11 : మండలంలోని వానల్‌పాడ్ ప్రాథమిక పాఠ శాల నుంచి ఇటీవల బదిలీపై వేరే ప్రాంతాలకు వెళ్లిన ఉపాధ్యాయు లను శనివారం గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్పన జాదవ్, ఎంఈవో సుభాష్, ఉపాధ్యాయులు గోపాల్, మోహన్‌రెడ్డి, రజిని, నాయకులు రాంకుమార్, గణేశ్‌పాటిల్, శ్రీని వాస్, ముత్యంరెడ్డి, కార్యదర్శి గాయత్రి, తదితరులున్నారు.

అబ్దుల్ కలాం వర్ధంతి

కుంటాల, జూలై 27: కుంటాలలోని శాంతినికేతన్ విద్యానిలయంలో మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పేరుపొందిన మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ప్రవీణ్ , ప్రిన్సిపాల్ సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంచాయతీ అధికారిగా గంగాసింగ్

బాసర, జూలై 27 : బాసర ఎంపీవోగా గంగాసింగ్ బాధ్యతలు స్వీక రించారు. ఈ సందర్భంగా ఆయనను పంచాయతీ కార్యదర్శి గోవిం దరాజు, బిల్‌కలెక్టర్ వంశీసాయి, సిబ్బంది సన్మానించారు.

పింఛన్‌దారులకు ఇబ్బందులు కలుగకుండా చూడండి

కుభీర్, జూలై 27 : వర్షంలో తడుస్తూ పింఛన్ డబ్బుల కోసం గంటల తరబడి నిరీక్షిస్తున్న వృద్ధులు, దివ్యాంగులకు ఇబ్బంది లేకుండా చూడాలని కుభీర్ బీపీఎం పుప్పాల రాజేశ్వర్‌కు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. నమస్తే తెలంగాణపై ప్రచురితమైన వార్తకు పలు వురు యువకులు స్పందించి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్ర మంలో శేఖర్ మహారాజ్, చంటి, పండరి తదితరులు ఉన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

ముథోల్, జూలై, 27 : మండల కేంద్రమైన ముథోల్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ శ్రీకాంత్, ఇన్‌చార్జీ ఎంపీడీవో శివ కుమార్‌ను ఆదివారం తరోడా మాజీ సర్పంచ్ రవి, ఎంపీటీసీ గంగాధర్‌తో పాటు తదితర నాయకులు శాలువాతో సన్మానించారు. సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేయాలని కోరారు.

విద్యుత్‌ఘాతానికి గుర్రై గేదె మృతి

పెంబి, జూలై 27: విద్యుత్‌ఘాతానికి గుర్రై గేదె మృతి చెందిన ఘటన మండలంలోని మందపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది: బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం..మందపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి నర్సయ్య గేదె మేతకు వెళ్లి తిరిగి వస్తుండగా గ్రామ శివారులోని ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలడంతో విద్యుత్‌ఘాతానికి గుర్రై గేదె అక్కడికక్కడే మృతి చెందింది. ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరుతున్నాడు.

ప్రభుత్వ ఉద్యోగిని దంపతులపై కేసు

ఖానాపూర్ టౌన్, జూలై 27 : ఖానాపూర్ మున్సిపాలిటీ కార్యాల యంలో పని చేస్తున్న ఉద్యోగినిపై కేసు నమోదైందని ఎస్ఐ లింబాద్రి తెలిపారు. మున్సిపాలిటీలో జూనియర్ అసిస్టెంట్ జయశ్రీ సమయ పాలన పాటించడం లేదని ఇన్‌చార్జి మేనేజర్ సురేందర్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడంతో గైర్హాజరు కాలాన్ని లీవ్‌గా వేశారు. ఈ విష యాన్ని భర్త కోటేశ్‌కు జయశ్రీ తెలిపింది. ఆమె భర్త కోటేశ్ ఫోన్ చేసి తిట్టాడని సురేందర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు భార్య, భర్తలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఎడతెరిపి లేని వాన..రాకపోకలకు తిప్పలు

నార్నూర్‌దాబా(కే) వద్ద కల్వర్టు దాటలేక విద్యార్థుల నిరీక్షణ

భీంపూర్ నిపాని సమీపంలో రోడ్డుపై వరద

నార్నూర్, జూలై27: ఉమ్మడి నార్నూర్ మండలంలో శనివారం కురిసిన వర్షానికి దీంతో గాదిగూడ మండలంలోని ఖడ్కి, లోకా రి(కే), దాబా, అర్జుని కల్వర్టులపై వరద ప్రవహించింది. దాబా కల్వర్టుపై నీటి ప్రవాహం తగ్గే వరకు నిరీక్షించాల్సి వచ్చింది. ఇప్పటికైనా సంబంధితశాఖ అధికారులు స్పందించి లోలెవల్ కల్వర్టులపై దృష్టి సారించాలని ప్రయాణికులు, మండలవా సులు కోరుతున్నారు.

భీంపూర్, జూలై 27 : మండలంలో నాలుగురోజులుగా వర్షా లతో వాగులు, చెరువులు, పెన్‌గంగలో వరద నీరు వచ్చి చేరు తున్నది. మహారాష్ట్ర ప్రాజెక్టుల నుంచి వరదనీరు వదిలే అవ కాశం ఉన్నందున పెన్‌గంగ పరివాహక గ్రామాలవారు అప్ర మత్తంగా ఉండాలని తహసీల్దార్, పోలీసు అధికారులు సూచిం చారు. ఆదిలాబాద్– కరంజి(టి) 50 కిలోమీటర్ల రోడ్డుపై వాగులా నీరు నిలవటంతో ఆర్టీసీ, వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అధ్వాన రోడ్డుపై కరంజి వరకు బస్సు ప్రయాణానికి 5 గంటల సమయం తీసుకుంటున్నది. టేకిడిరాంపూర్ వాగు నిండుగా ప్రవహిస్తుండటంతో గుబిడి, కొజ్జన్‌గూడ, టేకిడిరాంపూర్ గ్రామాల ప్రజలు పనులకోసం ఈ వైపు రాలేని పరిస్థితి ఏర్పడింది.

లో లెవల్ వంతెన పరిశీలన

తలమడుగు, జూలై 27 : మండలంలో కురుస్తున్న భారీ వర్షా లతో లో లెవెల్ వంతెనల వద్ద, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ రాజమోహన్ సూచిం చారు. మండలంలోని ఆయా గ్రామాల సమీపంలోని లో లెవెల్ వంతెనలను పరిశీలించి గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ ప్రభాకర్, సీని యర్ అసిస్టెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

మారుమూల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఉట్నూర్ రూరల్, జూలై 27: వర్షాల దృష్ట్యా మారుమూల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ మనోహర్ అన్నారు. శనివారం సిబ్బంది, డీఆర్ఎఫ్ బృందంతో కలిసి భీముగూడ, అడగూడ, నర్సాపూర్(జే) గ్రామాలను సందర్శిం చారు. నదీ పరివాహక ప్రాంత గ్రామాల్లో వాగులు దాటేం దుకు ఇరువైపులా తాళ్ల కట్టారు. కరెంటు స్తంభాల దగ్గర, సెల్ ఫోన్ వాడడం, ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద వంతెనలు, కల్వర్టుల వద్దకు వెళ్లవద్దని సూచించారు.

ఉట్నూర్ రూరల్ : గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై మనోహర్

కూలిన పాఠశాల వరండా పైకప్పు..తప్పిన ప్రమాదం

కూలిన పాఠశాల వరండా పైకప్పు

ఖానాపూర్ టౌన్, జూలై 27: శిథిలావస్థలో ఉన్న పాఠశాల వరండా పెకప్పు పాఠశాల సమయం కంటే ముందే కూలడంతో పెను ప్రమాదం తప్పింది. ఖానాపూర్ పట్టణంలోని తిమ్మాపూర్ ప్రాథమిక పాఠశాల దశాబ్దాల క్రితం నిర్మించడంతో శిథిలావస్థకు చేరుకున్నది. కొన్ని రోజులుగా రెండు గదుల స్లాబ్ పెచ్చులూడుతున్నది. శనివారం ఉదయం వరండా పైకప్పు ఒక్కసారిగా కూలింది. అప్పటికీ పాఠశాలకు ఎవరూ రాకపోవడంతో ప్రమాదం తప్పింది. పాఠశాలలో ఒకటి నుంచి ఐదు తరగతుల విద్యార్థులు 49 మంది విద్యానభ్య సిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పాఠశాల నూతన భవనం నిర్మించాలని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతు న్నారు. ఈ విషయమై విద్యాశాఖ ఉన్నతాధికారు లకు ఫిర్యాదు చేసినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

మత్తడి ప్రాజెక్టు పరవళ్లు..

మత్తడి గేటు ఎత్తడంతో దిగువకు వరద ప్రవాహం

తాంసి, జూలై 27 : మహారాష్ట్ర ఎగువ ప్రాంతంలో నాలుగు రోజులుగా వర్షాలకు మత్తడి ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు చేరింది. ఇన్ ఫ్లో 1270 క్యూసె క్కులు రావడంతో శనివారం ప్రాజెక్టు గేటును ఎత్తి వేశారు. 1150 క్యూసెక్కుల నీటిని వది లారు. ప్రాజెక్ట్ నీటి మట్టం 277.5 అడుగులు కాగా 277.3 అడుగుల వరకు నీటి మట్టం ఉందని ప్రాజెక్టు జేఈ హరీశ్ కుమార్ తెలిపారు. నీటి విడుదల చేసినందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనిసూచించారు.

బీడీ కార్మికులకు ఆంక్షలు లేకుండా జీవనభృతి చెల్లించాలి

మాట్లాడుతున్న బీ.వెంకట నారాయణ

ఎదులాపురం, జూలై 27 : కాంగ్రెస్ ప్రభుత్వం బీడీ కార్మి కులుకు వచ్చే నెల నుంచి రూ.4వేలు జీవనభృతిని స్వాగ తిస్తున్నామని, ఎలాంటి ఆంక్షలు లేకుండా అందించా లని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్ టీయూ నాయకుడు బీ వెంకట నారాయణ అన్నారు. ఐఎఫ్ టీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం తాము అధి కారంలోకి వస్తే బీడీ కార్మికులందరికీ రూ.4 వేల చేయూత పథకం కింద జీవనభృతి ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆరు నెలలైనా ఇవ్వకపోవడంతో ఈ నెల 8వ తేదీ నుంచి 19వ తేదీ వరకు తెలంగాణ వ్యాప్తంగా ధర్నాలు నిర్వహించామన్నారు. యూనియన్ పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం తరఫున రాష్ట్ర మంత్రి సీతక్క ఆగస్టు నెల నుంచి చేయూత పథకం కింద జీవన భృతి ఇస్తామని ప్రకటించడం హర్షనీయమ న్నారు. ఎలాంటి ఆంక్షలు లేని జీవనభృతి ఇవ్వాలని లేదంటే మరో ఉద్యమానికి అవసరమైతే చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా నాయకులు గౌరాల సుభాష్, దుర్గం కళావతి, గంగమ్మ, తారా బాయి, తౌఫిక్ తదితరులు పాల్గొన్నారు.

కల్తీ పదార్థాలను విక్రయిస్తే చర్యలు

హోటళ్లలో తనిఖీ చేస్తున్న అధికారులు

నిర్మల్ అర్బన్, జూలై 27 : ప్రజలకు నాణ్యమైన వస్తువులు, పదార్థాలను విక్రయించాలని.. కల్తీ పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వాసు అన్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్మల్ పట్టణంలోని దుకాణాలు, బేకరీలు, హోటళ్లలో దాడులు నిర్వహించారు. నాణ్యతా ప్రమాణాలు, లైసెన్స్‌లు లేని ఆరు దుకాణాలపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ.. వ్యాపారస్తులు తప్పకుండా లైసెన్స్‌లు తీసుకోవాలని, గడువు ముగిసిన వారు రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు. వ్యాపారస్తులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాలం చెల్లిన పదార్థాలను విక్రయిస్తే దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

గ్రామాల్లో పారిశుధ్య పనులు చేయాలి :డీఎల్పీవో

ఇంద్రవెల్లి, జూలై 27 : గ్రామాల్లో పారిశుధ్య పనులు చేయాలని, నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేయించాలని డీఎల్పీవో ప్రభాకర్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని ఇంద్రవెల్లి గ్రామపంచాయతీ కార్యాల యాన్ని సందర్శించారు. కార్యాలయంలో నిలువ ఉంచిన బ్లీచింగ్ పౌడ ర్‌ను పరిశీలించి, ఫాగింగ్ మిషన్, గ్రాస్‌కటింగ్ మిషన్లపై అడిగి తెలుసుకు న్నారు. ఆయా వార్డుల్లో పర్యటించి పారిశుధ్య పనులు, క్లోరినేషన్, దోమల నివారణ చర్యలు, చెత్త తొలగింపుపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్ర మంలో జీపీ ఈవో సంజీవరావ్, బిల్ కలెక్టర్ గంగారాం, సిబ్బంది శంకర్ లాల, ఇద్రిష్, నారాయణ తదితరులు ఉన్నారు.

అక్రమ నిర్మాణాలపై అధికారుల సర్వే

ఇంద్రవెల్లి, జూలై27ః మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయానికి అనుకొని ఉన్న ప్రభుత్వ స్థలంలో చేసిన అక్రమ నిర్మాణా లపై ఎంపీవో సమీర్ హైమద్ గ్రామపంచాయతీ అధికారులతో కలిసి శని వారం సర్వే చేశారు. సర్వేల్లో గుర్తించిన పూర్తి వివరాలను ఉన్నతాధికారు లకు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీపీ ఈవో సంజీవరావ్, బీల్ కలెక్టర్ గంగారాం, సిబ్బంది శంకర్‌లాల, ఇద్రిష్, నారాయణ తదిత రులు పాల్గొన్నారు.

సమగ్ర కుల గణన చేపట్టాల్సిందే..

• రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మార్పీఎస్ డిమాండ్

ఎదులాపురం,జూలై27:బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజులా శ్రీనివాస్ గౌడ్ చేపట్టిన బీసీ సమగ్ర కుల గణక సాధన యాత్రకు ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అరెల్లి మల్లేశ్ అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్ఎస్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సభలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ పాల్గొని ఎమ్మార్పీఎస్ తరఫున మద్దతు సంఘీభావం తెలిపి వారిని సన్మానిం చారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ సమాజానికి ఇచ్చిన మాట ప్రకారంగా కులగణన జరిగిన తర్వాతనే స్థానిక సంస్థల ఎలక్షన్లను నిర్వహించా లన్నారు. చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, రిజర్వేషన్లను పెంచుతామన్న మాటను నిలబెట్టుకో వాలని లేదంటే అణగారిన వర్గాలన్నీ ఏకమై రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమని సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మా ర్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు

బడ్జెట్‌లో జిల్లాకు అన్యాయం

తలమడుగు, జూలై 27 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి రాగానే వెనుకబడ్డ ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి బడ్జెట్ సమావేశాల్లో జిల్లాకు నిధులు కేటాయించకపోవడం అన్యాయం అని బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు కనపర్తి చంద్రకాంత్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో బీజేపీ కార్యవర్గ సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలాధ్య క్షులు భువనగిరి స్వామి, జిల్లా నాయకులు కనపర్తి చంద్రకాంత్, మాజీ జడ్పీటీసీ జక్కుల ప్రభాకర్,తదిత రులు పాల్గొన్నారు.

కుక్కల బెడదను నివారించిన మున్సిపల్ సిబ్బంది

ఆటోలో కుక్కలను తరలిస్తున్న సిబ్బంది

ఎదులాపురం,జూలై27: ఆదిలాబాద్ పట్టణంలోని పలువార్డులలో వీధి కుక్కలు ఇటీవల చిన్నపిల్ల లు, వృద్ధులపై దాడులు చేసిన సంఘటనలు జరి గాయి. వార్డు కౌన్సిలర్లు , స్థానికులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ ఎండీ ఖమర్ అహ్మద్‌కు వినతిపత్రం అందజేశారు. శనివారం కుక్కలను పట్టే వారిని పిలిపించారు. రాంనగర్‌తో పాటు పలు వార్డులలో వీధి కుక్కలను పట్టుకొని ఆటోల్లో తరలించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఖానాపూర్ రూరల్, జూలై 27: మండలంలోని గ్రామాల్లో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ముందస్తు చర్యలను చేపట్టాలని ఎంపీవో రత్నాకర్ రావు పేర్కొన్నారు. ఖానాపూర్‌లోని ఎంపీడీవో కార్యలయంలో శనివారం పంచాయతీ అధికారులతో సీజనల్ వ్యాధు లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పారిశుధ్య పనులు, దోమల నివారణకు ఫాగింగ్, బావులు, తాగునీటి ట్యాంకులు, బ్లీచింగ్‌లు, క్లోరినేషన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత, ఏపీవో ఇన్‌చార్జి సట్ల రమేశ్, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో ఎంపీవో పర్యటన..మండలంలోని పలు గ్రామాలలో శనివారం ఎంపీవో రత్నకర్ రావు పర్యటించారు. కొలాంగూడ, ఏర్వ చింతల్, బీర్నంది, గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శిం చారు. వనమహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. పారిశుధ్య పనులపై సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రత్నకర్ రావు, కార్యదర్శులు హన్మమంతు, మహేశ్, పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

జైనథ్, జూలై 27 మండలంలోని అడ గ్రామంలో శనివారం వర్షాకా లంలో వచ్చే సీజనల్ వ్యాధులపై మండల వైద్యాధికారి నయనత అవ గాహన కల్పించారు. వైద్య శిబిరం నిర్వహించి 48 మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఆడ అంగన్‌వాడీ కేంద్రాన్ని సంద ర్శించారు. రికార్డులు పరిశీలించారు. గర్భిణులకు, పిల్లలకు అందించే పోషకాహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు

పాఠశాలల్లో బోనాల వేడుకలు

నమస్తే నెట్‌వర్క్, జూలై 27 : తెలంగాణ సంస్కృతీ సంప్రదా యాలకు ప్రతీక ఆషాఢ మాస బోనాల వేడుకలను శని వారం నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఘనంగా నిర్వహిం చారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకు న్నాయి. నిర్మల్‌లో వాసవి కిడ్స్ పాఠశాల, విజయ ఉన్నత పాఠశాల, వశిష్ఠ ఇంపర్స్ పాఠశాల, ఎస్ఆర్ ప్రైమ్ పాఠశాల, బృందావనం ప్లే స్కూల్, బోథ్ మండలంలో సోనాలలోని వివేకానంద పాఠశాల, తానూర్ మండలంలోని హిప్నెల్లి గ్రామంలోని ఆర్యభట్ట పాఠశాల, ముథోల్ మండల కేంద్రంలో అక్షర, రబీంద్ర పాఠశాలలు, ఆదిలాబాద్ పట్ట ణంలోని మాస్టర్ మైండ్స్ పాఠశాల, నార్నూర్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాల, కుభీర్ మండల కేంద్రంలోని చాణక్య పాఠశాల, పల్సిలోని విద్యా భారతి పాఠశాల, కుంటాల మండల కేంద్రంలో శాంతినికే తన్ విద్యానిలయం, భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో బోనాలు, గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పాఠశాలల డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిర్మల్‌అర్బన్ : బోనాల వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు


ఎదులాపురం : బోనాలతో విద్యార్థినులు


ఇంద్రవెల్లి : బోనాలతో ఉపాధ్యాయులు

బోథ్ : వేడుకల్లో విద్యార్థుల నృత్యాలు

భైంసా : గోరింటాకు పెట్టుకున్న విద్యార్థులు

సీనియర్ అసిస్టెంట్ల బదిలీలు

ఎదులాపురం,జూలై 27: సాధారణ బదిలీల్లో భాగంగా వైద్య శాఖలో సీనియర్ అసిస్టెంట్లను బదిలీ చేస్తూ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ బీ. రవీందర్ నాయక్ శనివారం ఉత్త ర్వులు జారీ చేశారు. వీరిలో ఆదిలాబాద్ రిమ్స్, డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి పీహెచ్‌సీలు, పీహెచ్‌సీల నుంచి డీఎంహె చ్‌వో కార్యాలయానికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారిలో 15 మంది ఉన్నారు.

బోథ్ కోర్టు ఏజీపీగా శంకర్

బోథ్, జూలై 27 : బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపీ(అసి స్టెంట్ గవర్నమెంట్ ప్లీడార్)గా పంద్రం శంకర్ నియమితుల య్యారు. శనివారం కోర్టు సూపరింటెండెంట్ చంద్రశేఖర్ రెడ్డి నియమక పత్రాన్ని అందజేశారు. ఏజీపీగా నియమితులైన పం ద్రం శంకర్‌ను తోటి న్యాయవాదులు, సిబ్బంది అభినందించారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

బోథ్, జూలై 27 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సామాజిక కార్యకర్త జక్కుల వెంకటేశ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సంద ర్భంగా సరస్వతీ శిశు మందిర్, వాసవి హైస్కూల్, నాగ భూషణం మెమోరియల్ హై స్కూల్, జడ్పీఎస్ఎస్ పాఠశాల ఆవరణలో ఏక్ పేడ్ మాకే నామ్ అనే నినాదంతో మొక్కలు నాటారు. ఈ కార్య క్రమంలో జడ్పీఎస్ఎస్ హెచ్ఎం, ఆర్తీ ప్రసాద్, రాజేందర్ గౌడ్, దాసరి గంగయ్య, కిశోర్, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

బజార్‌హత్నూర్, జూలై 27 : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను శనివారం ఎంఈవో శ్రీకాంత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలకేంద్రంలోని పలు ప్రైవేటు పాఠశాలుల పిప్పిరి, బజార్‌హత్నూర్ ప్రాథమికోన్నంత పాఠశాలలు తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ కిషన్ గుప్తా, ప్రధానోపాధ్యాయులు వర్ని వెంకటరమణ, సబ్బిడి నవీన్, నాయక్ సింగ్ పాల్గొన్నారు.

పంటలపై జాగ్రత్తలు తీసుకోవాలి

గుడిహత్నూర్, జూలై 27 : అధిక వర్షాల వల్ల పంటలు దెబ్బ తిన డమేకాకుండా పురుగులు ఆశించే అవకాశం ఉందని వ్యవసాయా ధికారుల సలహాలు, సూచనలు తీసుకుంటూ నివారణ చర్యలు చేపట్టాలని కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయ కర్త డాక్టర్ వై ప్రవీ ణ్‌కుమార్ అన్నారు. శనివారం గుడిహత్నూర్ మండలంలోని కమలాపూర్, మాన్కాపూర్, తోషం గ్రామ పరిసర ప్రాంతాల్లోని పత్తి, సోయాబిన్, కంది, టమాటా, మిరప పంటలను ఆయనతో పాటు శాస్త్రవేత్తలు డాక్టర్ కే రాజశేఖర్, డాక్టర్ డీ మోహన్‌దాస్, ఎం సునీల్ కుమార్, డాక్టర్ శివ చరణ్ పరిశీలించారు. వర్షాలతో పత్తిలో వేరుకుళ్లు, కాండం కుళ్లు ఆశించే అవకాశం ఉందని, అధి కారుల సూచన మేరకు మందులు పిచికారీ చేయాలన్నారు.

వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

ఉట్నూర్ రూరల్, జూలై 27: వర్షాకాలంలో సంభవించే వ్యాధు లపై అప్రమత్తంగా ఉండాలని బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి మాజీ ఎంపీపీ అన్నారు. శనివారం మండలంలోని మత్తడి శంభుగూ డలో సాంస్కృతిక బృందం వారు వర్షాకాలం వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎంపీపీ మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళా బృందం సభ్యులు గోడం అశీష్, చాహకటి రవి, రాథోడ్ శంకర్, కుంర నగేశ్, ఆత్రం గోవిందరావు, రమేశ్, వెంకట్రావు, రాజు, శ్రీలత, దుర్పత, నర్సమ్మ, రాజలింగు గ్రామ స్తులు ఉన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

ఉట్నూర్ రూరల్, జూలై 27: మండలంలోని లక్కారం గ్రామ పంచాయితీ పరిధిలోని వేణునగర్ గ్రామంలో శనివారం సఫాబై తుల్‌మాల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు, టార్పాలిన్ కవర్లు లక్కారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు శ్యాముల్ ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో సాదిక్ సిద్దిఖీ, కురిసెంగ భూమన్న, కోల సత్తన్న, మడావి గణపతి, కుమ్ర కోటేశ్, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ హక్కులు కొనసాగించాలి

ఉట్నూర్, జూలై 27 : గిరిజనుల భూ సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారికి గతంలో మాదిరిగా సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ హక్కులు కొనసాగించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా జిల్లా అధ్యక్షుడు పుర్క బాపురావు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ప్రెస్‌భవ న్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సివిల్ కేసులు ప్రాజెక్ట్ అధికారి వద్ద దావాలు ఫైల్ చేసేందుకు అనుమతి కల్పించి, ఆ కేసులు పరిష్కారానికి శాశ్వత అధికారాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు కుడ్మెత తిరుపతి, సెడ్మకి సీతారాం, హనుమంత్ రావు, పెందూర్ ధర్ము, కురిసెంగ అచ్యుత్‌రావు, బాలేరావు, మనోజ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

ఉట్నూర్, జూలై 27 : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయ కుడు భీమా తల్లి మరణ వార్త తెలుసుకున్న మాజీ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు శనివారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శిం చారు. ఆయన వెంట లక్కారం మాజీ ఉప సర్పంచ్ కోల సత్తన్న, భూమన్న, గణసతి, సాజీద్ సిద్దికి తదితరులున్నారు.

పిల్లలకు వ్యాక్సినేషన్ తప్పనిసరి

నార్నూర్, జూలై 27 : పిల్లలకు వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించా లని హెచ్‌ఈవో పవార్ రవీందర్ అన్నారు. శనివారం గాదిగూడ మండలం తోయగూడలో వ్యాక్సినేషన్ కార్యక్రమా న్ని నిర్వహిం చారు. గర్భిణులు, పిల్లలకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ బాపురావ్, ఏఎన్ఎం సంధ్య, అంగన్‌వాడీ టీచర్ విజయ ఉన్నారు.

తపాలాశాఖ సేవలపై అవగాహన

ఇచ్చోడ, జూలై 27 : మండలంలోని అడిగామ గ్రామంలో శని వారం తపాలా శాఖ అందిస్తున్న సేవలు, శాఖలో ఉన్న పథకా లపై డాక్ కమ్యూనిటీ డేవలప్ ప్రోగ్రాం నిర్వహించారు.నిర్మల్ ఐపీవో సందీప్ మాట్లాడుతూ తపాలా శాఖ అందిస్తున్న పథ కాలు, ఇన్సూరెన్స్ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో మెయిల్ ఓవర్ షీర్ ఎండీ మునీర్, అడిగామ బీపీఎం రాజు, పోశాలు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాఠశాలలో యెల్లో డే

బోథ్, జూలై 27 : మండల కేంద్రంలోని వేదం పాఠశాలలో శనివారం పసుపు రంగు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరు పసుపు రంగు దుస్తులు ధరించి పలువురిని ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం పచ్చిపాల సంతోష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లైవ్ బంజారా జిల్లా యూత్ కల్చరల్ సెక్రెటరీగా పాండు

నేరడిగొండ, జూలై 27 : గిరిజన లంబాడ ఐక్యవేదిక ఆదిలాబాద్ జిల్లా యూత్ కల్చరల్ సెక్రెటరీగా రాథోడ్ పాండును నియమించినట్లు శనివారం జిల్లా అధ్యక్షుడు జాదవ్ మహేందర్ తెలిపారు. నాపై నమ్మకంతో జిల్లా కల్చరల్ సెక్రెటరీగా నియమించిన పదవి కట్టబెట్టడం పై సంతోషం వ్యక్తం చేశారు.

రోడ్డుకు మరమ్మతులు

ఇచ్చోడ, జూలై 27 : మండలంలోని అడిగామ వద్ద ఇచ్చోడ–బ జార్‌హత్నూర్ ప్రధాన రోడ్డుపై శనివారం మరమ్మతులు చేప ట్టారు. ఇటీవలే మండలంలోని అడిగామలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటనకు వచ్చినప్పుడు రోడ్డుపై ఏర్పడిన గుంతలను గమనించి, ఆర్అండ్ బీ అధికారులతో మాట్లాడి రోడ్డుకు మర మ్మతులు చేయించారు. ప్రయాణికులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.